## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:9 | volume: 1 , Issue: 9 | బుధవారం 6 అగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## ఉత్తరాఖండ్‌లో జలప్రళయం

## గ్రామాన్ని ముంచెత్తిన వరద



ఉత్తరాఖండ్ రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. తాజాగా ఉత్తరకాశీ జిల్లాని వరద చుట్టుముట్టింది. క్లౌడ్‌బరస్ట్ కారణంగా కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షానికి ఖీర్ గంగా నది ఒక్కసారిగా విరుచుకుపడింది. ఆకస్మిక వరదలు సంభవించాయి. పలు చోట్ల భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. వరద ప్రవాహం ధరాలీ గ్రామాన్ని ముంచెత్తడంతో వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఊహించని జలప్రళయంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. ఈ విపత్తులో దాదాపు 60 మంది గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న ఆర్మీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చేపడుతున్నారు. ఇందుకు సంబంధించిన భయానక దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## మణిపూర్‌లో మరో ఆరు నెలలు రాష్ట్రపతి పాలన




న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. ఇవాళ (మంగళవారం) రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభ(రాజ్యసభ)లో ప్రవేశపెట్టారు. '2025 ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు' అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి ఇప్పుడు గవర్నర్ ద్వారా మణిపూర్ రాష్ట్ర పరిపాలనా విధులను నేరుగా నియంత్రిస్తారని అర్థం.కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన భారత గెజిట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపివేస్తుందని పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రకారం, గవర్నర్ అధికారాలను ఇప్పుడు రాష్ట్రపతి ఉపయోగిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాన్ని పార్లమెంటు స్వీకరిస్తుంది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయలేనప్పుడు సాధారణంగా రాష్ట్రపతి పాలన విధిస్తారు. రాష్ట్రపతి పాలన విధించడం పార్లమెంటరీ ఆమోదానికి లోబడి ఆరు నెలల వరకు ఉంటుంది. ఈ కాలంలో, కేంద్ర ప్రభుత్వం పాలనను పర్యవేక్షిస్తుంది. కొత్త అసెంబ్లీని ఎన్నుకోవడానికి కొత్తగా ఎన్నికలు జరగవచ్చు. మణిపూర్‌లో జరిగిన అశాంతిలో ప్రధానంగా మెజారిటీ మెయిటీ కమ్యూనిటీ, మైనారిటీ కుకి–జోమి తెగల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగ కోటాలు ఇంకా భూమి హక్కులకు సంబంధించిన వివాదాలపై ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ హింస వందలాది మంది మరణానికి దారితీసింది. సుమారు 60,000 మంది నిరాశ్రయులయ్యారు.

## ప్రజల గుండెల్లో నిలిచిపోయిన


## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు రాజమండ్రి వద్ద గోదావరి నదిపై ధవళేశ్వరం బ్యారేజీని కట్టి ఉభయ గోదావరి జిల్లాల ప్రజల గుండెల్లో నిలిచిపోయిన సర్ ఆర్థర్ కాటన్ తో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను పోల్చారు. కాటన్ మాదిరిగానే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్ కూడా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన అన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బ్రిటీష్ పాలనా కాలంలో ధవళేశ్వరం బ్యారేజీని ఆర్థర్ కాటన్ నిర్మించారని. రైతులకు మేలు జరగాలనే ఆకాంక్షతో ఉభయ గోదావరి జిల్లాలనకు సాగునీరు అందించారని హరీశ్ కొనియాడారు. ఆ రోజుల్లోనే కాటన్ మీద బ్రిటీష్ ప్రభుత్వం హెమింగ్టన్ కమిషన్ వేసిందని, ఆ కమిషన్ కాటన్ ను 900 ప్రశ్నలు అడిగి ఎంతో కాలం వేధించిందని తెలిపారు. చివరకు ఏం జరిగింది? గోదావరి జిల్లాల ప్రజల గుండెల్లో కాటన్ నిలిచిపోయారని అన్నారు. మల్లన్నసాగర్ నుంచి మూసీలోకి నీళ్లు పోయడానికి రూ. 6 వేల కోట్లకు టెండర్లను ఫైనల్ చేశారని. మల్లన్నసాగర్ కాళేశ్వరంలో భాగమేనని తెలిపారు.

## అకస్మాత్తుగా కుంగిన రోడ్డు

## గొయ్యిలో కూరుకుపోయిన ట్యాంకర్



ఆగస్టు4 సోమవారం సాయత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. నగరం నలువైపులా కుండపోత వర్షం కురిసింది. దీంతో భాగ్యనగరం మొత్తం తడిచి ముద్దైంది. ఇక గంటల తరబడి స్తంభించిన ట్రాఫిక్‌తో నగర ప్రజలు బెంబేలెత్తిపోయారు. ఎటు చూసినా వరద నీటితో రోడ్లన్నీ నదుల్ని తలపించాయి. చాలా చోట్ల లోతట్టు కాలనీలు, సెల్లార్లలోకి భారీగా వరద నీరు చేరింది. మరోవైపు బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ వన్ లో రోడ్డు కుంగిపోయింది. విరంచి ఆసుపత్రికి కూతవేటు దూరంలో ఈ ఘటన జరిగింది. బంజారాహిల్స్‌లోని రోడ్డు నంబర్ 1లో రోడ్డు కుంగిపోయింది. రోడ్డు ఆకస్మాత్తుగా కుంగడంతో అటువైపుగా వెపుగా వస్తున్న వాటర్ ట్యాంకర్ అందులో కూరుకుపోయింది. అదృష్టవశాత్తు వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌తో పాటు క్లీనర్‌కు తీవ్ర గాయాలతో బయటపడ్డారు. అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ట్యాంకర్ ను బయటకు తీశారు జీహెచ్ఎంసీ అధికారులు. రహదారి కుంగడంతో ఆ మార్గంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## ఫోర్జరీ పత్రాలతో హౌసింగ్ లోన్లు...



వనపర్తిలో ఘరానా మోసం బయటపడింది. ఇంటి పత్రాలను ఫోర్జరీ చేసి బ్యాంకులు, ఫైనాన్షియల్ కంపెనీల నుంచి రూ.2.61 కోట్లను కొట్టేసిన ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ప్రజలను మోసాల నుంచి కాపాడాల్సిన పోలీస్ కానిస్టేబుల్‌నే ఈ మోసాల వెనుక ఉండటం కలకలం రేపింది. కాగా మోసపోయిన కంపెనీల్లో పోలీసుల ఇంటి నిర్మాణానికి లోన్లు ఇచ్చే "భద్రత" విభాగం కూడా ఉండటం గమనార్హం. బండారు రాకేశ్ అనే కానిస్టేబుల్ ఐదేళ్లుగా లాంగ్ లీవ్‌లో ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో కొత్త మోసానికి తెరతీశాడు. ఫోర్జరీ


మిగితా 7లో...


## కర్నాటకలో ట్రాన్స్‌పోర్టు వర్కర్ల సమ్మె



**– ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం...**

బెంగుళూరు: కర్నాటక రాష్ట్ర రవాణా సంస్థకు చెందిన ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. దీంతో మంగళవారం ఉదయం నుంచి పబ్లిక్ బస్సు సేవలు నిలిచిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా బస్సు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆందోళన చేయవద్దు అని కోర్టు స్టే ఇచ్చినా ఉద్యోగ సంఘాలు మాత్రం నిరసనలో పాల్గొన్నాయి. జీతాలను సవరించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. అనేక చోట్ల బస్సులను డిపోల్లోనే పార్క్ చేశారు. కొన్ని బస్సులు మాత్రమే తిరుగుతున్నాయి. సమ్మెలో పాల్గొనేందుకు కొందరు ఉద్యోగులు వ్యతిరేకించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులను తరలించేందుకు కొందరు డ్రైవర్లు బస్సులను ఆపరేట్ చేస్తున్నట్లు తెలిసింది. పరిస్థితిని అధిగమించేందుకు రవాణా సంస్థ ట్రైనీ డ్రైవర్లను రంగంలోకి దించింది. బెంగుళూరు, చిక్కమంగళూరు, రాయ్‌చుర్, చిత్రదుర్గ్, హుబ్లి, ధర్వాడ్, బెల్గావి, మంగుళూరు, మైసూరు, తుమకూరు, హసన్ మాడికేరి, శివమొగ్గ, కాలబుర్గి పట్టణాల్లో ప్రయాణికులు భారీ సంఖ్యలో ఉన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు దొరక్క వేల సంఖ్యలో ప్రయాణికులు నిలిపోయారు. సమ్మె ప్రారంభం కావడానికి ముందు బయలుదేరిన బస్సులు మాత్రమే రోడ్లపై ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే అదునుగా ప్రైవేటు బస్సు ఆపరేటర్లు, క్యాబ్ డ్రైవర్లు దండిగా ఆర్జిస్తున్నారు. బెంగులూరులో ఆటో రిక్షాలు ఎక్కువగా వసూల్ చేస్తున్నట్లు తెలిసింది. ఉద్యోగ సంఘాలు, కర్నాటక ప్రభుత్వం మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఎరియర్స్ రూపంలో 38 నెలల జీతాన్ని ఇవ్వాలని, అలాగే 2024 జనవరి ఒకటో తేదీ నుంచి సవరించిన వేతనాన్ని ఇవ్వాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

## బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం గురించి

## తప్పుడు ప్రచారం చేస్తున్నారు



**– రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ లేదు...**
**– బీఆర్ఎస్ మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదు..**
**– మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు...**

ఢిల్లీ : కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న కామెంట్స్‌కు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్యపెట్టడానికి కాళేశ్వరం గురించి తప్పుడు ప్రచారం


మిగితా 7లో...


## పిల్లల్ని అమ్మే గ్యాంగులతో డాక్టర్ నమ్రత లింకులు

– సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో.. వెలుగులోకి సంచలన విషయాలు...
– గతంలో పిల్లల్ని అమ్ముతూ.. అరెస్ట్ అయిన నందిని, హర్ష, పవన్ అనే వ్యక్తులతో సంబంధాలు...




హైదరాబాద్ : రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలన సృష్టించి సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సృష్టి ఫెర్టిలిటీ డాక్టర్ నమ్రత కస్టడీకి సంబంధించి పోలీసులు సంచలన విషయాలు బయటపెట్టారు. సృష్టి ఫెర్టిలిటీ డాక్టర్ నమ్రత కస్టడీలో సంచలన విషయాలను రాబట్టినట్లు పోలీసులు చెబుతున్నారు. పిల్లల్ని అమ్మే గ్యాంగులతో డాక్టర్ నమ్రత లింకులు పెట్టుకున్నట్లు గుర్తించారు. పిల్లల్ని అమ్మటానికి మహారాష్ట్ర, అహ్మదాబాద్, ఆంధ్రకు చెందిన గ్యాంగ్లతో నమ్రత సంప్రదింపులు జరిపినట్లు చెప్పారు. గతంలో పిల్లల్ని అమ్ముతూ.. అరెస్ట్ అయిన నందిని, హర్ష, పవన్ అనే వ్యక్తులతో ఆమెకు సంబంధాలు ఉన్నాయని అన్నారు. ఒక్కొక్క పిల్లాడిని రూ.3 నుంచి రూ.5 లక్షల రూపాయలకు నమ్రత కొనుగోలు చేసినట్లు పోలీసులు వివరించారు.


మిగితా 6లో...

# మన రక్తదానం మరొకరికి ప్రాణదానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు ఐదు (మన వార్త ప్రతినిధి )** రక్తదానం చేద్దాం.నిండు ప్రాణాన్ని కాపాడుదాఅమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్యబ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగింది. మొట్టమొదటిగా యాకయ్యం బ్లడ్ (వేపలగడ్డ) గ్రామం బ్లడ్ ఇవ్వటం జరిగింది. ముందుగా స్పందించిన యాకయ్య ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఇలాగే భవిష్యత్ లో బ్లడ్ డొనేషన్ క్యాంపియన్ కొనసాగించాలనే సంకల్పంతో కాసాని బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయబోతున్నాం.ఐలయ్యఅభిమానులు, సామాజిక సేవా దృక్పథం కలిగిన యువకులు సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ ప్రాంత ఉద్యమనేత నిరంతరం ప్రజల కోసం శ్రమించిన ఆదర్శ నేత కాసాని ఐలయ్యేపేమీద ఏర్పాటు చేయబోయే బ్లడ్ బ్యాంక్ కు రాజకీయలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. గర్భిణీ స్త్రీలు, యాక్సిడెంట్, డయాలసిస్,తలసేమియా బాదితులకు మరియు బ్లడ్ అవసరం అయిన ప్రతి మనిషికి బ్లడ్ ఇవ్వడానికి గ్రూపులో మెసేజ్ చూసి స్పందించి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుతారని ఆశిస్తున్నాము.ఇలాంటి అవసరం ప్రజలతో పాటు ఎపుడైనా మన కుటుంబానికి కూడా రావచ్చు అలాంటి సమయంలో కూడా ఉపయోగపడుతుంది.ప్రజలకు ఉపయోగపడే ఒక మంచి కార్యక్రమాన్ని, ఆదర్శ నేత కాసాని ఐలయ్య స్ఫూర్తితో ప్రారంభిస్తున్నాము.అందరూ సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము.

# విద్వేషాలను రెచ్చగొడితే కఠిన చర్యలు




**-ఎస్ఐ కె వినయ్ కుమార్ హెచ్చరిక..**

**జహీరాబాద్, ఆగస్టు 5 (మన వార్త):** మత పరమైన విద్వేషాలను రెచ్చ గొడుతూ, సమాజంలో అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జహీరాబాద్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ఐ) కె వినయ్ కుమార్ హెచ్చరించారు. గతం లో పలు కేసుల్లో తలదూర్చి, రౌడీ లుగా, మత పరమైన విద్వేషాలు సృష్టించే వారీగా ముద్రపడ్డ 15 మంది వ్యక్తులను ఎస్ఐ పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇతరుల గొడవల్లో, పంచాయితీల్లో మధ్య వర్తిత్వం వహించవద్దని, ఎవరిని బెదిరించ వద్దని, భయ భ్రాంతులకు గురి చేయ వద్దని, క్రమ శిక్షణతో మసలుకోవాలని మార్గదర్శకం చేశారు.

## రాజరాజేశ్వర ట్రాలీ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక




**వేములవాడ , ఆగస్టు 05 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ లో శ్రీ రాజరాజేశ్వర ట్రాలీ ఆటో యూనియన్ కొత్త బాడీ నియమించుకోవడం జరిగింది అధ్యక్షులుగా వావిలాల దుర్గయ్య. ఉపాధ్యక్షులుగా తోట కనకయ్య. క్యాషియర్ చిదురాల లక్ష్మణ్. రైటర్ గా జక్కుల మహేష్ యాదవ్ ను ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ యూనియన్ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ యూనియన్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు వెంటనే స్పందించి ముందుండి సహకరిస్తానని అధ్యక్షులు తెలిపారు యూనియన్ బలోపేతానికి నా వంతు కృషి ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు వావిలాల నరసయ్య విక్రం ప్రశాంత్ మల్లేశం సంపత్ ఎల్లయ్య. అంతగిరి. దుర్గయ్య పోచయ్య యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## మహిళ సాధికారతే ప్రభుత్వ లక్ష్యం జిల్లావ్యాప్తంగా 7668

## వివిధ రకాల యూనిట్ ల ద్వారా లబ్ధి పొందుతున్న మహిళా సంఘాలు



**చిన్న శంకరంపేట ఆగస్టు 5 (మన వార్త ప్రతినిధి నరేందర్)**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో జిల్లావ్యాప్తంగా 7,668 వివిధ యూనిట్లు ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత అందించడం జరిగిందని,గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలో మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు ముందుకు సాగుతున్నారని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.చిన్నశంకరంపేట మండల కేంద్రంతో పాటు గవ్వల పల్లిలో మంగళవారం పర్యటించిన జిల్లా కలెక్టర్ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి సంస్థల క్రమబద్ధీకరణ పథకం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు కింద మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు మంజూరు చేసి ప్రస్తుతం వ్యాపారాన్ని కొనసాగిస్తున్న ఆహార ఉత్పత్తి కేంద్రాలను, ఇతర యూనిట్లను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసి మహిళా సాధికార తే లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. జిల్లావ్యాప్తంగా వడ్డీ లేని రుణాల కింద 7,668 యూనిట్లు నెలకొల్పడం జరిగిందని,ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి సంస్థల క్రమబద్ధీకరణ పథకం, కింద 150 యూనిట్లు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు నెలకొల్పుకుని వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకొని మహిళలు ఆర్థిక బలోపేతం చెందుతున్నారని కలెక్టర్ వివరించారు. వడ్డీ లేని రుణాల కింద ఒక లక్ష రూపాయలు నుండి 20 లక్షల వరకు రుణాలు అందించడం జరిగింది అన్నారు, అలాగే పీఎం ఎఫ్ఎంఈ పథకం కింద రెండు లక్షల నుండి 10 లక్షల వరకు రుణాలు అందించగా లబ్ధిదారుడు70% చెల్లించవలసిఉంటుందని, 30% సబ్సిడీ తో మంజూరు చేసామని చెప్పారు.మహిళా సంఘ సభ్యులు వ్యాపారంలో మేలుకోలు తెలుసుకొని పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏపీడి సరస్వతి, డిపిఎం యాదయ్య, ఏపీఎం రాములు, సీసీలు యశోద, నాగరాజు, కిషన్, రాజు, తో పాటు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ఎదగాలి



**గంభీరావుపేట. ఆగస్టు 5 మన వార్త ప్రతినిధి.**
మున్నూరు కాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తా.మున్నూరు కాపు రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి.కాపులందరూ స్థానిక ఎన్నికలు సత్తా చాటాలి. కూర సురేష్.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభరావ్ పేట మండల కేంద్రంలో నీ నాయకమ్మ దేవాలయం వద్ద రెండు సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటువంటి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా ఇటీవల నియమితులైన కూర సురేష్ నీ ఘనంగ శాలువాతో సన్మానించి, ముందుగా అమ్మవారికి పూజలు నిర్వహించి, తర్వాత ఉమ్మడి సంఘాల అధ్యక్షులు మల్లేశం , మరియు శ్రీను, సిరపురపు రవి మాట్లాడుతూ గంభీరావుపేట గ్రామం నుండి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపారు, మరియు అన్ని సంఘాలతో మున్నూరు కాపులను ఏకతాటిపై తీసుకురావాలని , స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపుల సత్తా చాటాలని దానికి గాను కృషి చేయాలని తెలిపారు, తర్వాత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ మున్నూరుకాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందా లని సురేష్ పేర్కొన్నారు. మున్నూరుకాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తానని మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి.మండల రాష్ట్ర జనాభాలో 24 శాతం ఉన్న మున్నూ రుకాపు కులస్థులు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో మగ్గుతున్నారని అన్నారు. బీసీల్లో అన్ని కులాలకు కార్పొరేషన్లు పెట్టి వేల కోట్ల రూపాయల ఆర్థికసాయం చేస్తుండగా మున్నూరుకాపులకు ఆర్థికసాయం లేదని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న మున్నూరు కాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో కాపులలందరినీ ఏకతాటిపై తీసుకొస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి సంఘ అధ్యక్షులు, మల్లేశం, మండల యూత్ అధ్యక్షులు, అయిలేని బాబు, కార్యదర్శి, శీను, ఆదర్శ సంఘం1 అధ్యక్షుడు సిరపరపు రవి, రెండో సంఘ అధ్యక్షుడు, లింగం, మాజీ మండల అధ్యక్షులు, శీను, మరియు చత్రపతి శివాజీ సంఘ అధ్యక్షులు, పరశురాములు, కార్యదర్శి పల్లె శీను, కోశాధికారి వేషాల రాజు, అక్క పెల్లి రవి, నాగరాజు, సిరపరపు అంజయ్య, శంకర్, మేకర్తి బిక్షపతి, శీను, హరీష్, శంకర్ అరవయ్య, బిక్షపతి, నాయకపు స్వామి వేషాల రాజు రమేష్, అడవయ్య, పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు కరాటే ఛాంపియన్ షిప్ లో సత్తా చాటిన సైమా అకాడమీ క్రీడాకారులు




**గంభీరావుపేట. ఆగస్టు 5 మనవార్త ప్రతినిధి**
ఆదివారం స్థానిక షాదీ కాన సిరిసిల్ల లో జరిగిన రెండవ రాష్ట్ర స్థాయి కరాటే మరియు కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ లో గంభీరావుపేట కి చెందిన సైమా అకాడమీ క్రీడాకారులు 9 మంది పాల్గొని 7 బంగారు పథకాలు మరియు 2 వెండి పథకాలు సాధించి ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు అని అకాడమీ కోచ్ విక్రమ్ తెలిపారు.పథకాలు సాధించిన క్రీడాకారులను ఉమ్మడి జిల్లా వూషూ అధ్యక్షులు విద్యా సాగర్ యోగా కోచ్ దేవయ్య, అథ్లెటిక్ కోచ్ జంపన్న, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, జడ్పీ హెచ్ ఎస్ గర్ల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అక్స్ ఫర్డ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు తల్లి దండ్రులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ బిజెపి నాయకులు



**దుబ్బాక ఆగష్టు5 మనవార్త ప్రతినిధి బి భూషణంగౌడ్**
రాయపోల్ మండలం దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపురం కనకయ్య యాదవ్, యువ నాయకులు దుర్గాప్రసాద్ మాజీ ఉపసర్పంచ్ రెడ్డబోయిన గోపాల్ గార్ల ఆధ్వర్యంలో రామారం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ బిజెపి నాయకులు రెడ్డబోయిన నరేష్ మాజీ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు,నల్ల యాదగిరి మాజీ వార్డ్ మెంబర్, చెరుకు చంద్ర రెడ్డి వంజరి చంద్రం మాజీ వార్డ్ మెంబర్ మన్నే లక్ష్మి నారాయణ మాజీ వార్డ్ మెంబర్ ,మన్నే శ్రీను,నల్ల కృష్ణ తిప్పరబోయిన నర్సింలు నేడు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన శ్రీనివాస్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో సిలివేరి రాజయ్య, సిలివేరీ నర్సింలు, చాకలి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పారదర్శకంగా సబ్సిడీలను అందజేయడం కోసం బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని వెంటనే

## అమలు చేయాలని లోక్‌సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ ఆగస్టు05(మనవార్త ప్రతినిధి):**వరంగల్ జిల్లాలో రైతుల భూ రికార్డులను డిజిటలైజేషన్ చేసి, బ్లాక్‌చెయిన్ ఆధారంగా రూపొందించాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పార్లమెంట్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించారు.దీనివల్ల రైతులు మోసపోకుండా,సబ్సిడీలు నేరుగా అర్హులైన వారికి అందుతాయని ఎంపీ డా.కడియం కావ్య వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య తెలంగాణలో ఏవైనా పైలట్ ప్రాజెక్టులు ఉన్నాయా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని ఎప్పుడు అమలు చేస్తారు అనే ప్రశ్నలను కేంద్రాన్ని అడిగారు.ఈ ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మాడర్నైజేషన్ ప్రోగ్రాం డిలీరంప్ ప్రస్తుతం అమలులో ఉందని తెలిపారు. అయితే,బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా లేదు కనుక దానిని ఎప్పుడు అమలు చేస్తారో ప్రస్తుతం చెప్పలేమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ అమలుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలియజేసారు.ఈ విధానతో భూ రికార్డులను ఎవరూ నకిలీ చేయలేరని,ఎటువంటి మోసాలు లేకుండా రైతులకు సబ్సిడీలు నేరుగా అందుతాయని, రైతులకు అందించే ప్రభుత్వ పథకాలు సజావుగా అమలవుతాయని స్పష్టం చేశారు.రైతులకు ఉపయోగపడే ఈ ఆధునిక టెక్నాలజీ అమలుపై కేంద్ర ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాలని ఎంపీ డా.కడియం కావ్య ఈ సందర్భంగా కోరారు.

## మచ్చ బొల్లారం శ్మశానవాటికలో సమగ్ర అభివృద్ధి పనులు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ఆధ్వర్యంలో...



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 మనవార్త ప్రతినిధి అంతోని** :అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం 133 డివిజన్‌లో శ్మశానవాటిక అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ప్రజలకు వసతులు కల్పించేందుకు సమగ్ర చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ తెలిపారు.తాజా సౌకర్యాలు తాగునీరు, శ్మశాన కార్యాల కోసం బోర్‌వెల్ తవ్వకం మరియు మోటార్ ఏర్పాటు టూల్ రూములు నిర్మాణం ప్రత్యేక మహిళా, పురుషుల స్నాన గృహాలు వాష్‌రూములు ఏర్పాటు సందర్శకుల సౌలభ్యం కోసం ప్రత్యేక ప్రార్థనా మందిరం నిర్మాణం గతంలో చేసిన కాంపౌండ్ గోడ నిర్మాణం సీసీ రోడ్ల నిర్మాణం బర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల ఏర్పాటు ఇవి తొమ్మిది సంవత్సరాల క్రితమే పూర్తిచేయబడ్డాయి. ఈ క్రొత్త పనులతో కలిపి, శ్మశానవాటికలో మరింత సౌకర్యాలు లభించనున్నాయి. ఈ కార్యక్రమంలో రఘు డి.ఇ, అఫ్రోజ్ డబ్ల్యూ.ఐ, రామ్‌దాస్, విజయ్‌కుమార్ సీనియర్ సిటిజన్, శ్రీశైలం యాదవ్, లడ్డూ రెడ్డి, రాజ్‌శేఖర్ రెడ్డి, రఘు, వెంకట్, శ్రీనివాస్, బ్రిందావన్ కాలనీ నివాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రజల అవసరాలను తీర్చేందుకు మా కృషి ఎల్లప్పుడూ కొనసాగుతూనే ఉంటుంది అని కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ తెలిపారు.

# మల్యాలలో గడపగడపకు బిజెపి



**మల్యాల, ఆగష్టు 05(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అవుదుర్తి రమ ఆధ్వర్యంలోని పార్టీ శ్రేణులు గడప గడపకి వెళ్లి గత ప్రభుత్వం అరాచక పాలనతో పాటు, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకి వివరించారు కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన నెలలోపే హామీలను నెరవేర్చుతామని చెప్పి ప్రజలని మోసం చేసిందని, ఏడాదిన్నర గడిచినా ఇప్పటివరకు కొత్త పెన్షన్ లు, మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకి 2500, ఇటివరకు చేయకపోగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని పక్కదారి పట్టించి ప్రజలని మోసం చేశారన్నారు అలాగే కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు వెచ్చించి తెలంగాణ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని ఉచిత బియ్యం ఇంటింటికి మరుగుదొడ్లు కి నిధులు ఇస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టారని ప్రజలకి వివరించారు కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా బీజేపీ బలపర్చిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రమ కోరారు ఈ కార్యక్రమంలో బూత్ ఏజెంట్ పొనగంటి గౌతమ్, సంత శ్రీకాంత్, సామ మహిపాల్, పొనగంటి రమేష్, గుర్రం శ్రీధర్, రాఘవేంద్ర, మల్లేశం, చిరంజీవి, వామన్, కటకం లత తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ 2వ వర్ధంతి సభకు పిలుపు



**-గద్దర్ జీవితం మార్క్స్ నుంచి అంబేడ్కర్ వైపు పరివర్తన.**

**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 మన వార్త ప్రతినిధి అంతోని** : గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షులు సి.యల్. యాదగిరి పత్రికా ప్రకటనలో తెలిపారు. పాటల ప్రవక్త, ప్రజాయుద్ధ నౌక గద్దర్ మరియు సియాసత్ ఉర్దూ పత్రిక సంపాదకులు జహీరుద్దీన్ అలీ ఖాన్ 2వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గద్దర్ ఒక స్ఫూర్తిదాయక యోధుడు ప్రపంచ స్థాయి కళాకారుడు, తత్వవేత్తగా వెలిగిన గద్దర్ మాదిగ జాతికి చెందిన కళాకారుడు అన్నాబావు సాతేను తన గురువుగా స్వీకరించారు ఇద్దరూ సమసమాజాన్ని ఆకాంక్షించిన మానవతావాదులు గద్దర్ అంటే తిరుగుబాటు దారుడు అనే అర్థం ఆయన తన జీవితమంతా పీడితుల పక్షాన గళం విప్పారు. విప్లవం నుంచి ప్రజాస్వామ్యం వైపు ప్రారంభంలో ఉద్యమాలు, తూటను మార్గంగా ఎంచుకున్న గద్దర్ జీవిత చరమాంకంలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సూచించిన ఓటు మార్గాన్ని ఎంచుకున్నారు ఎర్ర జెండా చేతభూనిన గద్దర్ చివరికి బౌద్ధం స్వీకరించి పంచశీల జెండాతో తన అంతిమ ప్రయాణం చేశారు. కమ్యూనిజాన్ని భారతదేశానికి అన్వయిస్తే అదే అంబేద్కరిజం అనే సత్యాన్ని చివరికి బహిర్గతం చేశారు. నిజమైన నివాళి అంబేడ్కర్ కోరుకున్న సమసమాజ నిర్మాణమే గద్దర్‌కు అందించే నిజమైన నివాళి అని సి.యల్. యాదగిరి పేర్కొన్నారు.

# ఆసుపత్రి సమస్యలు పరిష్కరించాలని పిర్యాదు



**జహీరాబాద్, ఆగష్టు 5 (మన వార్త):** జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డివైఎఫ్ఐ నాయకులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కు, డాక్టర్ మానస కు వినతి పత్రం అందించారు. అదనపు అల్ట్రా సౌండ్ మిషన్ ను ఏర్పాటు చేసి ప్రతిరోజూ ఉపయోగించాలని, డాక్టర్లు ప్రతి రోజూ ఉదయం 9:30 గంటలకు వచ్చి మధ్యాహ్నం 2 గంటల వరకు అందు బాటులో ఉండాలని వినతి పత్రంలో డిమాండ్ చేశారు. సిటీ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, డయాలసిస్ మిషన్లను పెంచాలని, స్త్రీ శిశు ఆసు పత్రిని అందుబాటులోకి తేవాలని, రోగులకు అనుగుణంగా వైద్య సిబ్బందిని నియమించాలని, అర్థో డాక్టర్ రోజు వారిగా ఓపి చూడాలని కోరారు. పై సమస్యలతో పాటు ఆసుపత్రిలో రోగులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# నేడే జాతీయ చేనేత దినోత్సవం



**-25 మంది చేనేత కళాకారులకు రాష్ట్ర కమిటీ తరఫున ఘనంగా సన్మానం..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమ్మోహన్ పాల్గొని మాట్లాడుతూ తేదీ 06-08-2025 బుధవారం రోజున తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ తుర్కయంజాల్ పద్మశాలి భవన్ నందు జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. ఇట్టి ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర 33 జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు , మహిళా విభాగం యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని చేనేత దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పద్మశాలి కుల బాంధవులను రాష్ట్ర కమిటీ సభ్యులను కోరారు.

# సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతికి తరలిన నాయకులు



**జహీరాబాద్, ఆగష్టు 5 (మన వార్త)**: ఈ నెల 10 న జరుపుకునే శ్రీ శ్రీ శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 వ జయంతి సందర్భంగా జై గౌడ్ సంఘం ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ గోడ పత్రికను జహీరాబాద్ పట్టణంలో ఆవిష్కరించారు. బడుగు బలహీనవర్గాల బానిస బతుకుల విముక్తి కి సర్ధార్ పాపన్న గౌడ్ వీరోచిత పోరాటం చేశారని నాయకులు అభివర్ణించారు. ఆగష్టు 10 వ తేది ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నగరం రవీంద్ర భారతి లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విఠల్ గౌడ్, జహీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు జే రంగయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు లక్ష్మణ్ గౌడ్, మాణిక్ ప్రభు గౌడ్, అనురాధ గౌడ్, రాజమని గౌడ్, పరశు రాం గౌడ్, వాసు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని, వైద్య రంగాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి



**-ఈనెల 12వ తేదీన జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి..**

**-ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాగార్జున..**

**హనుమకొండ ఆగస్ట 05(మనవార్త ప్రతినిధి):** విద్యారంగాన్ని, వైద్య రంగాన్నీ ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో విద్యార్థి సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుంది. విద్య వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండాలని ప్రైవేటు రంగంలో ఉండకూడదని రాజ్యాంగం కల్పించిన విద్యా వైద్యం హక్కులను ప్రభుత్వాలు పేద చెవిన పెడుతున్నాయని వారు అన్నారు. ప్రభుత్వాలు నేటికీ కూడా కార్పొరేట్ విద్యా వైద్యమును ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య వైద్య రంగాలపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని వారు అన్నారు. చివరికి మంత్రులు ముఖ్యమంత్రులే ఈ కార్పొరేట్ విద్య,వైద్య కళాశాలలకు ప్రారంభం చేస్తున్నారు అంటే ఏ మేరకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను గౌరవించడం జరుగుతుందని నేటి విద్యార్థి యువత ఆలోచించాలని వారు విద్యార్థి యువజన లోకానికి పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేద ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా ఇచ్చేది లేదు. విద్య వైద్యం అందరికీ అందనిద్రాక్ష లాగా మిగులుతుంది ఈ పరిస్థితిలో విద్య వైద్యంతో పాటు సకల వర్గాల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని యువజన విద్యార్థి సంఘాలను వారు కోరారు. తక్షణమే విద్య వైద్య రంగాలను ప్రభుత్వ రంగాలలో కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి హనుమకొండ జిల్లా కార్యదర్శి నీల రవీందర్ యువజన విద్యార్థి నాయకులు పరిమళ గోవర్ధన్ ఐతమ్ నగేష్ పోలబోయిన రాజు గాదె ప్రణయ్,కునుర్ రాజేందర్,కర్ర సీతారాం రెడ్డి,చీపురు ఓధయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లాలోని పెంబర్తి, వీర నారాయణపూర్ గ్రామాల్లో పురోగతిలో

# ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్



**హనుమకొండ ఆగస్ట 05(మనవార్త ప్రతినిధి)**: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లాలో పైలట్ గ్రామాలైన హసన్ పర్తి మండలం పెంబర్తి,ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ లో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి గురించి కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఇల్లు మొదలు పెట్టని,బేస్మెంట్ వరకు వచ్చి ఆగిన ఇండ్ల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టి ఆరు నెలలు అవుతుందని,ఇంకా ఇండ్ల నిర్మాణ పనులు నెమ్మదిగా సాగడం సరైంది కాదన్నారు. నిర్మాణ పనులు వేగంగా సాగాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం రూ. 5 లక్షల ను మంజూరు చేస్తుందని, వివిధ దశలకు ప్రభుత్వం అందిస్తున్నందున లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన ఇండ్ల నిర్మాణ పనులు మరింత ముందుకు సాగాలని,లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు అలాగే నిలిపివేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు ముందుకు సాగకపోతే వాటిని క్యాన్సిల్ చేసి తదుపరి జాబితాలోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామన్నారు. లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్,ఎల్కతుర్తి తహసీల్దార్ ప్రసాద్ రావు,ఎంపీడీవో రవి,ఇతర అధికారులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ పై జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ నివేదికపై బిఆర్ఎస్ లైవ్ ప్రోగ్రాం



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 మన వార్త ప్రతినిధి అంతోని** : గండి మైసమ్మలో మేడ్చల్ మల్కాజ్గిరి బిఆర్ఎస్ నేతల సమిష్టి వీక్షణ కాళేశ్వరం ప్రాజెక్ట్ పై జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ ఇచ్చిన తాజా నివేదిక నేపథ్యంలో, హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు లైవ్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ జరిగింది. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, గండి మైసమ్మలో లైవ్ ప్రసారం ద్వారా జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు వీక్షించారు. మేడ్చల్%-%మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్,మల్కాజ్గిరి లోక్ సభ నియోజకవర్గ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి,మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు నీరుగొండ జగదీష్ గౌడ్, మురుగేష్, సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, చిన్నా యాదవ్, లక్ష్మణ్ యాదవ్, శరణ్ గిరి, సురేష్, యాదగిరి గౌడ్, శివ గౌడ్, సుమన్ గౌడ్, వంశీ ముదిరాజ్, ఉస్మాన్, రాజశేఖర్, శ్రీనివాస్ గౌడ్, హేమంత్ పటేల్, శ్రీనివాసులు, పవన్, ప్రశాంత్ రెడ్డి, రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకులు శోభ, ఉష శ్రీ, శ్రీదేవి, హరితతో పాటు అనుబంధ కమిటీల ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువత ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తూ కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను మరోసారి చాటిచెప్పారు. ప్రజల కోసం చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌ను రక్షించుకోవడమే తమ ధ్యేయమని నేతలు స్పష్టంహొచేశారు.

# బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయనికి బయలుదేరిన మల్కాజిగిరి నియోజకవర్గం పార్టీ శ్రేణులు



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 5 మనవార్త ప్రతినిధి అంతోని** :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం గండి మైసమ్మ కు బోయినపల్లి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి బయలుదేరిన మల్కాజ్గిరి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు , మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ ఏం బి సి చైర్మన్ నందికంటి శ్రీధర్, నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో బాలికకు తీవ్ర గాయాలు




**నిజాంపేట ఆగష్టు 5 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
వీధి కుక్కల దాడిలో నిజాంపేటకు చెందిన చౌదర్ పల్లి రోహిణి కి తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో నుండి బయటికి వెళుతున్న క్రమంలో వెనుక నుండి కుక్కలు రోహిణి పై దాడి చేయడంతో తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వైద్యం కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని, పిల్లలు వృద్ధులు బయటికి వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని, ఎక్కడినుండి కుక్కలు వచ్చి దాడి చేస్తాయో అనే భయంతో ప్రజలు ఉన్నారని అధికారులు స్పందించి కుక్కల నుండి విముక్తి కల్పించాలని, గ్రామస్తులు కోరుతున్నారు.

## సొంతింటి కల నెరవేరుతున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు



**చేగుంట ఆగష్టు 5 (మన వార్త ప్రతినిధి నరేందర్)** పేదోడి సొంతింటి కల నెరవేరేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయుడం జరిగిందని చందాయిపేటలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ పరిశీలించారు, చందాయ్ పేటలో నిర్మిస్తున్న 30 మంది ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ ఆమె లబ్ధిదారులకు సూచించారు, ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నెరవేరుతుందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదోడికి ఇందిరమ్మ ఇండ్లు రావడం జరిగిందని మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి పేదోడి సొంతింటికల నెరవేరాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు, చందాయి పేట గ్రామానికి 30 ఇండ్లు మంజూరు కావడంతో మంజూరు చేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ తో పాటు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుడు శివరాజయ్య సీనియర్ నాయకులు ఆకుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ బీజేపీ ప్రచారం, కేంద్ర పథకాలపై ప్రజల్లో అవగాహన



**ఇల్లంతకుంట,ఆగస్ట 05 (మన వార్త ప్రతినిధి):**
భారతీయ జనతా పార్టీ చేపట్టిన "మహా సంపర్క్ అభియాన్,ఇంటింటికీ బీజేపీ" కార్యక్రమం మంగళవారం ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా బీజేపీ నేతలు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్ధిని వివరిస్తూ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.అలాగే పార్టీకి మద్దతుగా 9240015366 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్,జిల్లా నాయకులు రొండ్ల మధుసూదన్ రెడ్డి,మామిడి హరీష్,బూత్ అధ్యక్షులు బోల్లం రామ్ సాగర్,అంతగిరి అనిల్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు..



**-చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్..**
**చిన్న శంకరంపేట ఆగష్టు 5 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు, చిన్న శంకరం పేట మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేశారు వాహనాలకు సంబంధించిన పేపర్లు, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్, కాగితాలను ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేయడం జరుగుతుందని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పేపర్లు వెంట ఉంచుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని ఆయన వాహనదారులను సూచించారు అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని కాబట్టి ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ఆయన వాహనదారులకు సూచించారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**-ఆరుగురు అరెస్ట్..**
**-10,170 నగదు,5 సెల్ ఫోన్లు స్వాధీనం..**
**నిజాంపేట ఆగష్టు 5 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామ శివారులో గల భవాని ధాబా లో కొందరు పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారంతో అధికారుల అనుమతి పొంది సోమవారం అర్ధరాత్రి నిజాంపేట ఎస్ఐ రాజేష్,తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు మంది వ్యక్తులను అదుపులో తీసుకోవడం జరిగింది. వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి వారి వద్ద 10,170/- నగదు 5 సెల్ ఫోన్లు,5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితుల వివరాలు గన్నరం వెంకట్ గౌడ్,కుంచన రాజు, వెంకటాపూర్ (కె) గ్రామానికి చెందిన కాసచంద్రం,కుక్కుడు నాగరాజు,శివుల్ల నర్సింలు, కాస కైలాష్,లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా జూదం ఆడిన, ఆడడానికి అనుమతించిన క్రిమినల్ కేసులు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

# మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి

### రామ్మోహన్ నాయుడు ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ




**వరంగల్ ఆగస్టు05(మనవార్త ప్రతినిధి):** న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని మంగళవారం శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి,కె ఆర్ నాగరాజు,గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపినందుకు వారు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే,పెద్ద విమానాల రాకపోకలకు వీలు కల్పించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రూ. 205 కోట్ల నిధులు మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఆ భూమిని విమానాశ్రయ విస్తరణ కోసం ఉచితంగా అందజేస్తుందని ఎంపీ తెలియజేశారు. మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధితో వరంగల్ ప్రజలకు మెరుగైన విమాన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, పర్యాటకం,వ్యాపారంతో పాటు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వరంగల్ లో విమానాశ్రయ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ,మౌలిక వసతుల కల్పన భూసేకరణ అనంతరం విమాన రాకపోకలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

## ఇల్లంతకుంటలో రోడ్డు,ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలి



**-మాజీ సర్పంచ్ ఓగ్గు నర్సయ్య డిమాండ్..**
**ఇల్లంతకుంట, ఆగస్టు 05 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మందగమనం చెందడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇల్లంతకుంట మాజీ సర్పంచ్ ఓగ్గు నర్సయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేస్తూ మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. డివైడర్ రోడ్డుకు ఇరువైపులా చేపట్టిన రోడ్డు పనులు పూర్తికాక ప్రజలకు రాకపోకలలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. సిద్ధిపేట నుండి ఇల్లంతకుంట వరకు మంజూరైన నాలుగు వరుసల రహదారి పనులు చిన్నకోడూరు వరకు మాత్రమే కొనసాగి,కిష్టాపూర్ మీదుగా ఇల్లంతకుంట వరకు పనులు నిలిచిపోయిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వెంటనే పున:ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా,జిల్లెళ్ల క్రాస్‌రోడ్ నుండి ఇల్లంతకుంట వరకు మంజూరైన రూ. 13 కోట్ల విలువైన రోడ్డు పనులు ఇప్పటికీ ప్రారంభంకాకపోవడం బాధాకరమని అన్నారు. మరోవైపు,మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేసిన 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు కూడా నెమ్మదిగా సాగుతున్నాయని,మండల ప్రజలకు వైద్యం అందించడంలో అంతరాయంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న పల్లె దవాఖానకు రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల రోగులు ప్రయాణించడంలో ఇబ్బందులు పడుతున్నారని,దాన్ని వేరే సులభ ప్రదేశానికి మార్చాలని సూచించారు. ఇవి రాజకీయ అంశాలుగా కాకుండా ప్రజల అవసరాల దృష్టితో చూడాలని,మండల ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నర్సయ్యహౌడిమాండ్ చేశారు.

## సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**-ఎస్సై సిరిసిల్ల అశోక్..**
**ఇల్లంతకుంట,ఆగస్టు 05 (మన వార్త ప్రతినిధి):**
ఇటీవలి కాలంలో సైబర్ మోసాలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ఇల్లంతకుంట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ ప్రజలకు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేరగాళ్లు వాట్సాప్,టెలిగ్రామ్ వంటి యాప్‌లను దుర్వినియోగం చేస్తూ లింకులు,అప్రమాణిత (ఏపీకే) ఫైళ్లను పంపి,ఫోన్లను హ్యాక్ చేసి,బ్యాంకు ఖాతాల నుండి డబ్బును దోచుకుంటున్నారని తెలిపారు. వాట్సాప్ గ్రూపుల్లో పీఎం కిసాన్..ఎస్‌బీఐ రివార్డ్స్..క్రెడిట్ కార్డు బెనిఫిట్స్,వంటి పేర్లతో వచ్చే లింకులను క్లిక్ చేయడం ద్వారా ఫోన్‌పై నేరస్తులు నియంత్రణ పొందుతున్నట్లు తెలిపారు. ఆపై గూగుల్ పే..ఫోన్ పే వంటి యాప్‌ల ద్వారా ఖాతాల్లోని నగదును దొంగలిస్తున్నారన్నారు. టెలిగ్రామ్‌లోనూ ఇలాంటి మోసపూరిత లింకులు పంపిస్తున్నారని,వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదని హెచ్చరించారు. వాట్సాప్ గ్రూపులలో అనుమానాస్పద సందేశాలు గమనించిన సందర్భంలో గ్రూప్ అడ్మిన్లు వెంటనే వాటిని తొలగించాలన్నారు. బ్యాంకు పేరుతో ఫోన్ చేసి ఓటీపీ అడిగితే చెప్పకూడదు. ఏ సమస్య అయినా స్వయంగా బ్యాంకును సంప్రదించాలి. అనుమానాస్పద నెంబర్ల నుంచి బెదిరింపులు వచ్చినా వెంటనే పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలి,అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని,అప్రమత్తతే రక్షణ అని ఎస్సై అశోక్ సూచించారు.

## యమ లోకాన్ని తలపిస్తున్న కల్వకుర్తి పట్టణవెంకటరమణహాస్పిటల్

**ఆగస్టు 5 మన వార్త ప్రతినిధి**
**-అనుభవం లేనిడాక్టర్ నరేష్ వైద్యంతో మరో నిండు ప్రాణం బలి...**
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని వెంకటరమణ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రారంభం నుండి ఇప్పటివరకు ఎంతోమంది ప్రాణాలు పోతున్న నిమ్మకు నీరెత్తనట్టు వివరిస్తున్న నాగర్కర్నూల్ జిల్లా డిఎంహెచ్ఓ. వార్త వైరల్ అయిన హాస్పిటల్ పై చర్యలకు ఆదేశించని జిల్లా కలెక్టర్ కల్వకుర్తి పట్టణవాసి సయ్యద్ సాబీర్ 43 సంవత్సరాలు అనే వ్యక్తి ఛాతిలో నొప్పి ఉందని చెప్పడంతో కుటుంబ సభ్యులు కల్వకుర్తి పట్టణంలోని వెంకటరమణ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లగా డ్యూటీలో ఉన్న అనుభవం లేని అర్హత లేని డాక్టర్ నరేష్. ఇతడు గతంలో శ్రీ వెంకటరమణ హాస్పిటల్ లో రాచర్లపల్లి గ్రామానికి చెందిన ఒక బాలిక మృత్తికి కూడా కారకుడు. కల్వకుర్తికి చెందిన సాబర్ కు ఈసీజీ తీసిగుండెనొప్పికాదనిసాధారణమైనదేనని నిర్ధారించి మందులతొ తిరిగి ఇంటికి పంపించిన డాక్టర్ నరేష్. అనుభవం లేని డాక్టర్ నరేష్ మాటలు మాటనమ్మిన కుటుంబ సభ్యులు, సాబేర్ ను ఇంటికి తీసుకెళ్లగా అర్ధరాత్రి ఆకస్మాత్తుగా సాబెర్ కింద పడిపోవడం జరిగింది. వెంటనే వెంకటరమణ హాస్పిటల్ కి తీసుకెళ్లగా అప్పటికె మృతి చెందినట్లుగా డ్యూటీ డాక్టర్ నరేష్ నిర్ధారించారు. శ్రీ వెంకటరమణ హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ నరేష్ ను సపోర్ట్ చేస్తూ మీడియా ప్రతినిధులతో సాబేర్ కు దురు అలవాట్లు ఉన్నాయని చెప్పిన డాక్టర్ శరత్ వీరమల్ల. ఇది ముమ్మాటికి డాక్టర్ల నిర్లక్ష్యమే ఒక నిండు ప్రాణం బలి అయిందని, సాబేర్ ఆరోగ్య పరిస్థితి ముందే చెప్పి ఉంటే మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లి బతికించుకునే వాళ్లమని వెంకటరమణ హాస్పిటల్ లో సంజీవ్ వీరమల్ల రంజిత్ వీరమల్ల అర్హత లేని డాక్టర్ నరేష్ ను పెట్టుకొని ఎంతోమంది చావులకు కారకులవుతున్నారని వీరి నిర్లక్ష్యం వల్ల ఎవరైనా చనిపోతే రాజకీయ నాయకుల కొందరు అధికారుల అండదండలతో వారిని బెదిరించి సమస్యను సద్దుమణిగేలాడబ్బులు ఇచ్చి సెటిల్మెంట్ చేస్తారని అర్హత లేని డాక్టర్ నరేష్ నిర్లక్ష్యం కారణంగానే సాబేర్ మృతి చెందాడని వారి కుటుంబ సభ్యులు శ్రీ వెంకటరమణ హాస్పిటల్ ఎదురుగా ఆందోళన చేపట్టారు,బాధిత కుటుంబ సభ్యులు వెంకటరమణ డాక్టర్లతో వాగ్వాదానికి దిగారు. కల్వకుర్తి పట్టణంలోని కొందరు అధికారంలో పేరు మోసిన బడా నేతలు. అధికారులు బడా బాబుల కుల పెద్దల సమక్షంలో ఈ పంచాయతీ 15 లక్షల రూపాయలు కుదిరించి, ఎలాంటి కేసు గొడవలు లేకుండా ముగించేశారు. ఈ వార్త కల్వకుర్తి పట్టణంలో సంచలనం సృష్టించింది. ఈ హాస్పిటల్ లో ఇదిమొదటిసారి కాదని రికార్డు స్థాయిలో శ్రీ వెంకటరమణ హాస్పిటల్ పెట్టిన నాటి నుండి నేటి వరకు 9 నుండి 10 సార్లు ఈ విధంగా జరిగిందని అర్హత లేని డాక్టర్లు రాని వైద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇట్టి విషయంపై దృష్టిసారించి శ్రీ వెంకటరమణ హాస్పిటల్ పై చర్యలు తీసుకునే విధంగా ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు

## నాచారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 5, మనవార్త.**
ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్ భవాని నగర్ లో వీధి నెంబర్ 3, 4, 5 లలో 41 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను, స్నేహపురి కాలనీ ఎచ్ డీ ఎఫ్ సీ బ్యాంకు నుండి పార్కు వరకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం. 4 లక్షల రూపాయల వ్యయంతో వీ ఎస్ టీ కాలనీలోని మేఫ్లవర్ అపార్ట్మెంట్ వద్ద భూగర్భ డ్రైనేజీ నిర్మాణం. నాచారం ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికలో 30 లక్షల రూపాయల రూపాయల వ్యయంతో స్నానాల గదులు, అదనపు బర్నింగ్ ప్లాట్ ఫామ్ నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి కలిసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎమ్ సతీష్, ఏఈ వినీత్, డివిజన్ నాయకులు కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు...



**నార్సింగి ఆగష్టు 5(మన వార్త ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి రాచర్ల నరేందర్(మన వార్త ప్రతినిధి) జన్మదిన వేడుకలను మంగళవారం జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పట్టణంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నరేందర్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి కోరుకున్నారు. తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జర్నలిస్టులందరికీ నరేందర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ సంస్థ బలోపేతానికి కృషి చేస్తూనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్, ఉపాధ్యక్షుడు అనిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సలీం షేక్, కోశాధికారి అరుణ్ కుమార్ యాదవ్, జిల్లా కిసాన్ సంఘ్ ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు...



**శంకరపట్నం:ఆగస్ట్ 05(మన మవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మెట్పల్లి అంగన్వాడి -3 కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాల ప్రాముఖ్యత గురించి, బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి జరిగే మేలు గురించి వివరించారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఎలాంటి ఇతర ఆహార పదార్థాలు ఇవ్వవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి ఆగస్టు 5 :**
శ్రీరంగాపురం మండల కేంద్రంలో అంగన్వాడి మూడో సెంటర్లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించుకోవడం జరిగిందని అంగన్వాడి టీచర్ మంజులరాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని, ముర్రుపాలు తాగడం వలన బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, అలాగే గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సలహాలను ఇవ్వడం జరిగింది. అలాగే పిల్లలు డబ్బా పాలు తాగడం వలన అనారోగ్యానికి గురవుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు లేక ఎండిపోతున్న మొక్కజొన్న పంట




**నిజాంపేట ఆగష్టు 5(మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల వ్యాప్తంగా గత వారం రోజుల నుండి వర్షాలు లేక వేసిన మొక్కజొన్న, వరి పంటలు ఎండిపోతున్నాయి. ఈ మేరకు నిజాంపేట మండలం పరిధిలోని కల్వకుంట, రజాక్ పల్లి, గ్రామాలలో వేసిన పత్తి, మొక్కజొన్న, వరి పంటలు ఎండిపోవడం జరుగుతుందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ వర్షాకాలం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని నమ్మకంతో పంటలు వేస్తే ఆ వరుణ దేవుడి కరుణ కూడా రైతులపై చూపడం లేదని రైతులు భగవంతునిపై భారం వేశారు. ఇప్పటికైనా వర్షుడు కరుణించకపోతే పంటలు ఎండిపోతే అప్పుల పాలు అవుతామని, చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలవని పరిస్థితిలో రైతులు ఉన్నారు, ఇప్పటికైనా ఆ వరణుడు కరుణించి వర్షాలు కురిసి రైతులను ఆదుకోవాలని, రైతుల కోరుతున్నారు.

## సుజాతనగర్ మండల కేంద్రంలో మాదిగ ఐక్యవేదిక రెండవ నిర్మాణ సభ




**-రెండవసారి అధ్యక్ష కార్యదర్శులుగా వేల్పుల భాస్కర్, గుండేటి వెంకట రాములు...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 5= మన వార్తా ప్రతినిధి)**
సుజాతనగర్ మండల కేంద్రంలో మంగళవారం నాడు మాదిగ ఐక్యవేదిక రెండవ నిర్మాణ సమావేశం ఐక్యవేదిక అధ్యక్షులు వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది "ఈ కార్యక్రమానికి అతిథిగా అంబేద్కర్ వాది న్యాయవాది మారపాక రమేష్ పాల్గొని మాట్లాడుతూ, మండల స్థాయిలో ఐక్యవేదిక ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం అని ,జాతి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించడం ఆనందదాయకం అని, అంబేద్కర్ ఆలోచన విధానంలో కొనసాగుతూ రాజ్యాంగ రక్షణ కోసం మహనీయుల ఆశయ వ్యాప్తి కోసం కృషి చేయాలని, జాతి ఐక్యత కోసం మరింత పాటుపడాలని, సమాజంలో రాణించాలంటే తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని అన్నారు, మాదిగ జిల్లా నాయకులు చదలవాడ సూరి మాట్లాడుతూ, సమాజంలో మన జాతిపై జరుగుతున్న వివక్షపై పోరాడాలని ,ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో న్యాయవాది కాటూరి సంజీవరావు ,ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ ,అంకి శెట్టి రామకృష్ణ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు ,సహాయ కార్యదర్శులు కేసు పాక వెంకటేశ్వర్లు గుండేటి ఆదినారాయణ ,గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, మురిపిటి రాములు ,కోండ్రు వెంకటేశ్వర్లు ,కాకటి బాబు ,కత్తి కృష్ణ, ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్, మంద రాజు, గుండేటి రాములు, కాకటి తిరుపతయ్య, సిరికొండ ప్రసాద్ , దంసలపూడి నాగరాజు, మండల నాయకులు తోకల వెంకటేశ్వర్లు ,వేల్పుల రాజు, గంగపురి వెంకటేశ్వర్లు, శీల పోగు సురేష్ ,బొజ్జ జాను, గార్ల రవి ,గుండేటి బాలకృష్ణ కాకాటి నరసింహారావు, చర్ల అమృతరావు ,బుట్టి శ్రీను ,చర్ల నవీన్, గార్ల రాజు ,తాళ్లూరి స్వామి దాసు, గుండేటి నాగరాజు ,దామెర్ల తేజ, మంద చంటి ,ఈట వెంకట సాయి, కేసు పాక శ్రీను ,ఇనపనూరి రమేష్, మురిపిటి నాగయ్య ,బుట్టి శ్రీను, సుధాకర్ ,నరసింహారావు, శివ, వేల్పుల సంతోష్ ,కుక్క ముడి ప్రసాద్, తేలూరి ఉదయ్, గుర్రం పవన్ ,కత్తి మనోజ్ ,కవులూరు జగన్ కుక్క ముడి జగదీష్, సాత్విక్ ,కుక్క ముడి ముత్తయ్య, కత్తి తిరుపతిరావు పెదమర్తి శేషు, తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాలు,వరదల ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు సమయాత్తం కావాలి




**-రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమర్...**
**ఏటూరునాగారం ఆగస్టు 5 మనవార్త**
వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా సమాయాత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏటూర్ నాగారం ఐ టి డి ఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,ఐ టి డి ఏ పి. ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి ఓ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొన్నచో సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది వాహనాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్థవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర సహాయార్థం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక శాఖ బృందాలతో సేవలు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పి ఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ఐ టి డి ఏ కార్యాలయం లో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ, వర్షానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే సహాయం అందించనున్నట్లు తెలిపారు. అంతకముందు కన్నాయి గూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ ను రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంతరావు, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పల నాయుడు, పంచాయితి రాజ్ , అగ్నిమాపక ,ఆర్ డబ్లు ఎస్, అగ్రికల్చర్, సివిల్ సప్లై, విద్యుత్, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ పథకాన్ని అంగన్వాడీలకు అనుసంధానం చేయాలి



**– సిఐటియూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి– సిడిపిఓ, తహసీల్దారులకు వినతి పత్రం అందజేత...**
**రామాయంపేట ఆగష్టు 5 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ప్రీ–ప్రైమరీ విద్యను ప్రారంభించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ లు పెద్ద ఎత్తున రామాయంపేట సీడీపీఓ స్వరూప రాథోడ్, తహసీల్దార్ రజనీ కుమారిలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు సుమారు 40 సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సేవలందిస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను అంగన్‌వాడీల ద్వారానే సమర్థవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యకు అదనపు పాఠశాలలు ప్రారంభిస్తే, మూడు నుంచి ఐదు సంవత్సరాలు విద్యార్థులందరూ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేరితే, అంగన్వాడి కేంద్రాలు ఎత్తేసే ప్రమాదం ఉందన్నారు. ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ పథకాన్ని కూడా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ చిన్నారుల విద్యా బోధన బాధ్యతను అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఇవ్వాలని , విద్యా వాలంటీర్లకు ఇచ్చే వేతనాన్ని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సంబంధిత పనులే కాకుండా అదనపు పనులను అంగన్వాడిలకు అప్పగించడం ప్రభుత్వం మానుకోవాలన్నారు. అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల బాధ్యులు గౌతం, మంజుల అంగన్‌వాడీల రామయంపేట ప్రాజెక్టు అధ్యక్షురాలు మంగ, కార్యదర్శి శ్యామల, అంగన్వాడి టీచర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## కమిటీ హాల్ కు శంఖుస్థాపన చేసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 5, మనవార్త.**
ఘట్కేసర్ మండల%శీ% లోని పోచారం మున్సిపల్ పరిధి చౌదరిగుడ రేణుకఎల్లమ్మ కాలనిలో రోడ్డు కబ్జా గురి చేసారని స్థానికులు ఇబ్బంది పడుతున్నారని స్థానిక బిజెపి నాయకులు తెలుపగా అక్కడికి ఏనుగు సుదర్శన్ రెడ్డి వెళ్లి కాలని ప్రజలతో కలిసి సమస్య ఉన్న రోడ్డు వద్దకు వెళ్లి సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఆ స్థలానికి సంబంధించిన యజమానితో సద్దుమణిగేలా మాట్లిడి అదే స్థలంలో కమిటీ హాల్ కట్టిస్తనని కాలని ప్రజలకు వైఎస్సార్ హామి ఇచ్చారు. యజమాని సత్యనారాయణ తో కలిసి భూమి పూజలో భాగంగా కొబ్బరి కాయ కోట్టి శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండలం బిజెపి నాయకులు బాలు యాదవ్, జగదీష్ గౌడ్ వెంకట్, కాలని అధ్యక్షురాలు మంగ, స్థానిక కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ పత్రాలతో హౌసింగ్ లోన్లు...

మొదటి పేజీ తరువాత...

ఇంటి పత్రాలను సృష్టించి వాటితో గృహ రుణాలు తీసుకోవడం మొదలుపెట్టాడు. ఇందుకోసం పి.హరీశ్ కుమార్, టి.మల్లేశ్, జి.సందీప్ ఎస్.శేఖర్, బి.కిశోర్ కుమార్‌తో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేశాడు. ఈ ఆరుగురు ఓ ముఠాగా ఏర్పడి.. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్‌ఐసీతో పాటు భద్రత విభాగంలోనూ గృహరుణాలు తీసుకున్నారు. ఒక కేసులో ఎస్.శేఖర్ అనే వ్యక్తి ఇంటిని రాకేశ్ కొనుగోలు చేసినట్లుగా నకిలీ పత్రాలు రూపొందించారు. ఆ పత్రాలతో రూ.89.30 లక్షల రుణం తీసుకున్నారు. ఇదే తరహాలో శ్రీనివాసులు అనే వ్యక్తి ఇంటిని ఎస్.శేఖర్ కొనుగోలు చేసినట్లుగా పత్రాలను ఫోర్జరీ చేశారు. అనంతరం హెచ్‌డీఎఫ్‌సీ, భద్రత విభాగం నుంచి రూ.57.59 లక్షల రుణం పొందారు. ఆ తర్వాత అవే డాక్యుమెంట్స్‌తో ప్రతాప్ అనే వ్యక్తికి రూ.40 లక్షలకు ఇంటిని అమ్మేశారు. అలాగే శివశంకర్ అనే వ్యక్తిని స్వాతి కొనుగోలు చేసినట్లుగా దొంగ పత్రాలు సృష్టించి ఎల్‌ఐసీ నుంచి రూ.38 లక్షలు హౌసింగ్ లోన్ తీసుకున్నారు. ఆ ఇంటిని అరుణ్ భాషా అనే వ్యక్తికి అమ్మి, భద్రత విభాగం నుంచి రూ.37 లక్షల రుణం తీసుకున్నారు. ఇలా మొత్తంగా రూ.2,61,89,000 మోసం చేశారు.తాజాగా ఈ మోసం బయపడటంతో నిందితులను వనపర్తి పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో బ్యాంకు అధికారులు, భద్రత విభాగం అధికారుల పాత్రపై విచారణ జరుపుతామని తెలిపారు. దర్యాప్తులో మరిన్ని మోసాలు వెలుగు చూసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కేసు ను చేధించిన వనపర్తి సీఐ ఎం. కృష్ణయ్య, ఎస్సైలు హరిప్రసాద్, రామరాజు, విజయ్ కుమార్ తదితరులను ఎస్పీ అభినందించారు.

# బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారు

మొదటి పేజీ తరువాత...

చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదని పదే పదే చెప్పింది చెబుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కక్ష సాధించేందుకు బీఆర్ఎస్ పార్టీనే లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత లిల్లీపుట్ అంటుంది ఆ లిల్లీపుట్ ఎవరో తనకు తెలియదని తెలిపారు. బీఆర్ఎస్‌లో ప్రముఖ నాయకుడు ఆ లిల్లీపుట్‌తో తనపై ఆరోపణలు చేపిస్తున్నారని కవిత బహిరంగంగా చెప్పిందని పేర్కొన్నారు.మంత్రి పదవులప్పుడు తాను ఒక్కసారి కూడా ఢిల్లీకి రాలేదు, మంత్రి పదవి అడగలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అయినా అధిష్టానం తనకు మంత్రి పదవి ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవి వదులుకున్నానని గుర్తు చేశారు. రాజకీయాల్లో అన్నదమ్ముల సంబంధం అంటు ఏమి ఉండదని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను సీఎం రేసులో లేనని స్పష్టం చేశారు. హై కమాండ్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానన్నాని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

# జర్నలిస్ట్ అక్రమ నిర్బంధంపై సీపీకి జర్నలిస్టుల పిర్యాదు



**తెలంగాణ స్టేట్ బ్యూరో భాస్కర్ చారి,ఆగస్టు 5( మనవార్త)**ఛోటా న్యూస్ యాప్ పైన కేసును నమోదు చేయడంపైన, అదే విధంగా సికింద్రాబాద్ బిగ్ టీవీ జర్నలిస్టు నర్సింగ్ రావును అన్యాయంగా నిర్బంధించడంపై జర్నలిస్టులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టులు, నార్త్ జోన్ జర్నలిస్టుల ప్రతినిధి బృందం, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ను కలిసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీ స్పందిస్తూ కేసును తొలగిస్తామని హామీ నివ్వడంతో పాటు మరొక్కసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. సీపీ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసుల పాత్రతో పాటు జర్నలిస్టుల సహాకారం కూడా ఎంతైనా అవసరమని తెలిపారు. వార్తా ప్రసారంలో సమ్యమానం పాటించాలని, వీడియోల ప్రసారంలోను సున్నితమైన అంశాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ వాస్తవాల ఆధారంగా ప్రచురించిన చోటా న్యూస్ అప్‌పై ఇలా క్రిమినల్ కేసు నమోదు చేయడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని సీపీ దృష్టికి తీసుకువచ్చారు.సీపీ స్పందన పట్ల జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలు ప్రముఖ మీడియా సంస్థల ప్రతినిధులు గోపి యాదవ్, నగేష్, కునాల్, సురేష్, రత్న కుమార్, రాఘవ, ప్రవీణ్, నార్త్ జోన్ జర్నలిస్టులు రమేష్, నర్సింగ్, శ్రీకాంత్, బాలకృష్ణ, నరేష్, వంశీ, వాసు, మల్లికార్జున్, శ్రీనివాస్, భాగ్యనగర్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి చందు,హాపాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్ అభివృద్ధికి మరోసారి నిధుల ప్రవాహం



**-రూ.5.55 కోట్ల నిధులను మంజూరు చేయించిన పరమేశ్వర్‌రెడ్డి..**

**-శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు..**

**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఆగస్టు 5, మనవార్త.**

ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా సర్కిల్ అభివృద్ధికి మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. వివిధ రకాల అభివృద్ధి పనులకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి,చెర్లపల్లి ,కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, స్వర్ణరాజ్ శివమణి రూ.5.55 కోట్ల నిధులను మంజూరు చేయించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ నియోజకవర్గానికి పరమేశ్వర్‌రెడ్డి అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను రాబడుతున్నారు. చర్లపల్లి డివిజన్‌లోని కుషాయిగూడ పాత కూరగాయల మార్కెట్‌కు మంచి రోజులు రానున్నాయి. శిథిలావస్థకు చేరిన మార్కెట్‌కు కొత్త రూపం ఇచ్చేందుకు రూ.55 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నారు.శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు, కాప్రా డివిజన్‌లోని సాయిబాబా నగర్‌లోని హిందూ శ్మశాన వాటిక, ముస్లీం శ్మశానవాటిక, క్రిష్టియన్ శ్మశాన వాటిక, ఎల్లారెడ్డి గూడ, వంపుగూడ లోని హిందూ శ్మశాన వాటిక, వంపుగూడ ముస్లీం శ్మశాన వాటిక, అమ్ముగూడ శ్మశాన వాటికలలో అభివృద్ధి పనులకు రూ.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో కనీస సౌకర్యాలు లేని మరుభూముల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి,సీతారామం రెడ్డి,అంజి రెడ్డి,రాజేందర్, డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,కాశెట్టి ప్రసాద్, విఠల్ నాయక్,పెద్ది నాగరాజు,పెద్ది శ్రీనివాస్, మార్కెట్ అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్ ,ఎం రాజీ రెడ్డి,రవి నాయక్, రాములు నాయక్,పుట్ట రవీందర్, సూర్యకుమార్,ఏర్వ సుధాకర్, రఘు,బెల్లం కృష్ణ, మహేష్,తదితరులు పాల్గొన్నారు.


# భీమా కుటుంబానికి ధీమా..



**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, ఆగస్టు 05( మన వార్త ప్రతినిధి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులు విధిగా ప్రమాద భీమా చేసుకొని మీ కుటుంబాలకు బాసటగా నిలవాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలో వీధి వ్యాపారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మహమ్మద్ అయాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థిక ఎదగాలని, వారి కష్టమే వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెల్తుందన్నారు. ఇప్పటి వరకు విధి వ్యాపారులు రూ,10వేలు,రూ, 20వేలు, రూ ,50 వేలు లోన్ తీసుకుని చెల్లిస్తున్నారు. అదే మాదిరిగా %జ×+% సీ ఐ జీ (కామన్ ఇన్ ట్రేస్ట్ గ్రూప్) లుగా 5 నుండి 20 మంది గా ఏర్పడి, ఒకే వృత్తి వారిని గుర్తించి వారికి 5లక్షల వరకు లోన్ ఇప్పియవచ్చని వారికి వివరించారు. వీధి వ్యాపారులకు అందరికి ఐడి కార్డులు ఉండాలని, ఐడి కార్డు లేని వారు తీసుకోవాలని వారు సూచించారు. ఐడి కార్డు ఉన్న ప్రతి ఒక్కరు భీమా తప్పని సరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ ఈ శ్రీకాంత్, సిబ్బంది ,సీ ఎల్ అర్పిలు జ్యోతి, మంజుల లతో పాటు వీధి వ్యాపారులు సలీం, శ్రీను, రాములు, భద్రయ్య, సునీల్ శెట్టి, రమాదేవి, సరోజనలతో తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పనుల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం



**- రైతు కౌరు లింగారెడ్డి.**

**హుజురాబాద్, ఆగస్టు 05( మన వార్త ప్రతినిధి):**

కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి పనుల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తాను సాగు చేసే పొలంలో మట్టి కుప్పలు పోశారని, తొలగించాలని ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని సింగపూర్ గ్రామానికి చెందిన రైతు కౌరు లింగారెడ్డి ఆరోపించారు. మండలంలోని సింగాపురం గ్రామం శివారులో కౌరు లింగారెడ్డి తన కూతురు భూమిలో వ్యవసాయం చేస్తున్నాడు. అట్టి పొలం పక్కనే జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. కాగా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తను సాగు చేసే భూమిలో అర్ధరాత్రి జాతీయ రహదారి నిర్మాణం కోసం టిప్పర్లతో మట్టి పోశారని పేర్కొన్నారు. ఈ మట్టి కుప్పల కారణంగా సుమారు 20 గుంటల భూమి వరకు సాగు చేయలేక పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై డిబిఎల్ కంపెనీ ప్రతినిధులకు, రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వెంటనే తన పొలంలో పోసిన మట్టి కుప్పలను తొలగించి, రహదారి భూమికి హద్దులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలనిహాడిమాండ్ చేశారు.


# కావాలనే కాంగ్రెస్ నాయకులు ఈటల రాజేందర్ ను బధునం చేస్తున్నారు




**జమ్మికుంట, ఆగస్టు 05( మన వార్త ప్రతినిధి):**

మాజి మంత్రి, ఎంపీ ఈటల రాజేందర్ ఎదుగుదలను కాంగ్రెస్ నాయకులు ఎవరూ లేరు కావాలనే బదనాం చేస్తున్నారని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ అన్నారు.మాజి జెడ్పిటిసి శ్యామ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జరిగింది. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగిందని గుర్తు చేశారు. కాళేశ్వరం నిర్మాణం పనుల్లో నాణ్యత లోపించిందని కాంగ్రెస్ ప్రభుత్వం పి.సి.గోష్ కమిషన్ నిర్ణయించడం జరిగిందని వారు గుర్తు చేశారు. కమిషన్ చైర్మన్ ఇచ్చిన సమాచారాన్ని దాస్తూ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులు కావాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కమిషన్ ఈటల రాజేందర్ కి ఎలాంటి సంబంధం లేదని చెప్పినప్పటికీ కూడా కాంగ్రెస్ నాయకులు ఈటల రాజేందర్ పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని తెలంగాణ ప్రజలు చూస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీ నాయకుడిగా ఈటెల రాజేందర్ ఎదుగుదల ఓర్వలేక కొంతమంది రాజకీయ నాయకులు ఈటల రాజేందర్ పైన కావాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ ఎలాంటివారో తెలంగాణ ప్రజల అందరికీ తెలుసని వారి సందర్భంగా గుర్తు చేశారు. అతని పైన అబండాలు వేసేటప్పుడు ఆలోచించుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందని మరొకసారి గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిజం తెలుసుకొని మాట్లాడవలసిన ఆవశ్యకం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోయిని నారాయణ, అల్లం విజయ్, అమర్, పున్న చందర్,పాల్గొన్నారు.

# జిల్లాలో ఒకే రోజు 2.50 లక్షల మొక్కలు నాటాలి



**-ప్రతి గ్రామానికి 500 మొక్కలు..మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో 300 మొక్కలు నాటాలి...**

**-జిల్లా అధికారులుతో జూమ్ మీటింగ్ లో ఆదేశాలిచ్చిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వనమహెూత్సవ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒకే రోజు 2.50 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించబడుతోంది. జిల్లా అధికారులు తో జూమ్ మీటింగ్ లో మాట్లడుతూ ఈ సంవత్సరం యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 20 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ధారించగా , ఇప్పటి వరకు 14 లక్షల మొక్కలు నాటడం పూర్తయ్యింది. తేదీ 07.08.2025 గురువారం రోజున జిల్లాలోని ప్రతి గ్రామంలో 500 మొక్కలు మరియు మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో 300 మొక్కలు చొప్పున నాటి , జిల్లా వ్యాప్తంగా మొత్తం 2.50 లక్షల మొక్కలు నాటడం జరుగుతుంది. ఈ మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అందరు అధికారులకు కలెక్టర్ హనుమంత రావు ప్రత్యేక ఆదేశాలుహాజారీ చేశారు.

# రైలు ఢీకొని గుల్లని పోచమ్మ మృతి...

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తేదీ 05-08- 2025 మంగళవారం రోజు మధ్యాహ్నం 3:50 గంటల సమయంలో నల్లగొండ రైల్వే స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు విచారించగా మృతురాలు గుల్లని పోచమ్మ భర్త అడివయ్యా వయసు 90 సంవత్సరాలు కులము కురుమ తాజ్ పూర్ గ్రామం భువనగిరి మండలము యాదాద్రి భువనగిరి జిల్లా తన బంధువులను కలుసుకోవడం గురించి కిలోమీటర్ నెంబర్ .24/16-17 దగ్గర నాగిరెడ్డి పల్లి వలిగొండ రైల్వే స్టేషన్ల మధ్య గల తాజ్పూర్ గ్రామం నుండి ఏదులగూడెం వెళ్ళుచుండగా రైల్వే వంతెన కింద అండర్ పాస్ బ్రిడ్జి వర్షం కారణంగా నీళ్లు ఆగి ఉండడంతో పట్టాల పై నుండి దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు రైలు బండి ఢీకొని మృతి చెందడం జరిగింది. ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ నల్లగొండ ఎస్సై బి. రామకృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బీసీ రిజర్వేషన్ పట్ల బీజేపీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలి



**-బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి వేషాల అశోక్ డిమాండ్.**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బీసీ రిజర్వేషన్ల పట్ల బీజేపీ తన స్పష్టమైన వైఖరిని తెలుపాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల అశోక్ నేత డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ గురించి బిజెపి నాయకులు పల విధాలుగా ప్రకటిస్తున్నారని తెలంగాణకు చెందిన ఒక బిజెపి ఎంపీ కాంగ్రెస్ పార్టీ వారు మంత్రి పదవిలో కూడా రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతాడు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు షెడ్యూల్ 9 లో చేర్చడం సాధ్యం కాదని ప్రకటిస్తాడు. కేంద్రమంత్రి ముస్లింలకు వ్యతిరేకంగా మాట్లాడుతాడు ఇలా తల ఒకరకంగా మాట్లాడటం ఏ పార్టీలోనూ లేదని క్రమశిక్షణ గల పార్టీలో ఉన్నవారు తలో విధంగా మాట్లాడడం సమంజసమేనా. అసలు బీసీ రిజర్వేషన్ల పట్ల బిజెపి కున్న స్పష్ట వైఖరి ఏమిటో దేశ ప్రజలకు అందులో ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు తెలుపాలి. తెలంగాణలో 42 శాతం స్థానిక సంస్థలకు రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించడం ఎవరి తరం కాదు. గతంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్ల చట్టాల విషయంలో మడమ తప్పారని విజయవాడ కాలంలో పాకిస్తాన్ యుద్ధం విషయంలో ట్రాంప్ ఆదేశాలతో యుద్ధానికి గుడ్ బై చెప్పారని బిసి కులగణన చేయకుండా 11 సంవత్సరాలు తప్పించుకు తిరుగుతూ దేశవ్యాప్తంగా రగిలిన బీసీ ఉద్యమాలకు బీసీ కులగణనకు ఆర్డినెన్స్ జారీ చేశారని అలాగా ఇప్పుడు కూడా షెడ్యూల్ 9 లో చేర్చకుండా తప్పించుకోలేరని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి వేషాలహాఅశోక్ అన్నారు.

# సినీ కార్మికుల సమ్మె తీవ్రం

## అన్నపూర్ణ స్టూడియో వద్ద 'ఉస్తాద్‌భగత్‌సింగ్ 'షూటింగ్ అడ్డగింత



కార్మికుల వేతనాలు 30శాతం పెంచాలంటూ తెలుగు ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆదివారం ప్రకటన విడుదల చేయడంతో తెలుగు చిత్ర పరిశ్రమలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఫెడరేషన్ కోర్కెలు చిన్న నిర్మాతల నడ్డి విరిచేలా ఉన్నాయంటూ సోమవారం ఫిల్మ్ ఛాంబర్ మండిపడింది. ఈ వివాదం కారణంగా సోమవారం జరగాల్సిన అల్లరి నరేష్ కొత్త సినిమా ప్రారంభోత్సవం వాయిదా పడింది. హైదరాబాద్ అన్నపూర్ణ ఏడెకరాల్లో జరుగుతున్న పవన్‌కల్యాణ్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా షూటింగ్‌ని అడ్డుకుంటూ సోమవారం సినీ కార్మిక సంఘాలు ఘర్షణకు దిగాయి. ఈ సమస్యపై సామరస్యపూర్వక పరిష్కారం కోసం కార్మికశాఖ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రస్తుతం జరుగుతున్న చర్చల పర్యావసానం ఎలా ఉంటుందో వేచి చూడాలి. వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తున్న తెలుగు ఫిలిం ఫెడరేషన్‌కు చెందిన 24 క్రాఫ్ట్ కార్మికులను పక్కన పెట్టి ఇతర రాష్ట్రాలనుంచి తీసుకువచ్చిన కార్మికులతో షూటింగ్ నిర్వహిస్తున్న వ్యవహారంతో జూబ్లీహిల్స్‌లోని అన్నపూర్ణ స్టూడియోవద్ద సోమవారం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. మైత్రీ మూవీస్ సంస్థ నిర్మిస్తున్న పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌ను బొంబాయి, చెన్నైకి చెందిన కార్మికులతో చేస్తున్నారంటూ పెద్ద ఎత్తున కార్మికులు అన్నపూర్ణ స్టూడియోలోకి చొచ్చుకుపోయేందుకు యత్నించారు. దీంతో అక్కడకు చేరుకున్న పోలీసులు వారిని అడ్డుకోవడంతో వారంతా స్టూడియో గేటుముందు బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. 30శాతం వేతనాలను పెంచాలంటూ గత నాలుగు నెలలుగా ఫిల్మ్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంటే సమయం ఇవ్వాలంటూ కాలయాపన చేశారని కార్మికులు ఆరోపించారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 12 సినిమాలకు సంబంధించిన నిర్మాతలు వేతన పెంపుకు అంగీకరించగా, మైత్రీ మూవీస్ సంస్థ మాత్రం ససేమిరా అంటూ మొండికేసిందనీ, పైగా ఫెడరేషన్‌కు చెందిన కార్మికులను కాకుండా బయటి ప్రాంతాలనుంచి కార్మికులను తెచ్చి షూటింగ్ కొనసాగించడం దారుణమని ఆరోపించారు. మైత్రీ మూవీస్‌కు చెందిన 6 సినిమాల కోసం పనిచేసిన ఫెడరేషన్ కార్మికులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సుమారు 2గంటలపాటు ఆందోళన అనంతరం ఫెడరేషన్ ప్రతినిధులతో చర్చలకు పిలవడంతో ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.

## ఫిష్ వెంకట్ కుటుంబాన్ని పరామర్శించిన సోనూసూద్




తెలుగు చిత్రపరిశ్రమలో ఎంతో మంది ప్రేక్షకులను నవ్వించిన ప్రముఖ హాస్యనటుడు ఫిష్ వెంకట్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన మృతి వార్త సినీ ఇండస్ట్రీకి తీరనిలోటు. ఎన్నో హాస్యభరితమైన పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయిన వెంకట్ మృతితో ఇండస్ట్రీ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటుడు, సామాజిక సేవా కార్యక్రమాలతో 'రియల్ హీరో'గా పేరుగాంచిన సోనూసూద్ హైదరాబాద్‌కు వచ్చి ఫిష్ వెంకట్ కుటుంబాన్ని వ్యక్తిగతంగా పరామర్శించారు. ఫిష్ వెంకట్ నివాసానికి సోనూసూద్ స్వయంగా వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గౌరవం నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ .."మీ బాధను నేను కూడా అనుభవిస్తున్నాను. ఏదైన సాయం కావాలి అంటే నిర్భయంగా నన్ను సంప్రదించండి. మీకు నేను అండగా ఉంటాను," అని అన్నారు. ప్రస్తుతం సోనూసూద్‌కి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. సోనూసూద్ దాతృత్వంపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. కోవిడ్–19 మహమ్మారి సమయంలో దేశవ్యాప్తంగా వేలాది వలస కార్మికులకు బస్సులు, ట్రైన్‌లు ఏర్పాటు చేసి, ఆహారం, మందులు అందించి ప్రజల మనసుల్లో 'మానవతావాది'గా నిలిచిన సోనూసూద్ ఇప్పుడు ఫిష్ వెంకట్ కుటుంబానికి ఈ విధంగా మద్దతుగా నిలవడం మరోసారి ఆయన మానవతా హృదయాన్ని ప్రతిబింబిస్తోంది. వెంకట్ కుటుంబాన్ని పరామర్శించడమే కాకుండా, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన సోనూసూద్ చర్యపై సినీ వర్గాలు, అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా, ఫిష్ వెంకట్ తెలుగులో హాస్యనటుడిగా మూడు దశాబ్దాలుగా సినీ ఇండస్ట్రీలో కొనసాగుతూ, తనదైన శైలిలో ప్రేక్షకుల్ని అలరించారు. ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో చిన్నా పెద్దా పాత్రలు పోషిస్తూ, కామెడీకి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన మరణం తెలుగు సినిమా అభిమానులకు తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది.


# వినోదాలు పంచే సౌదామిని



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న చిత్రం 'గుర్రం పాపిరెడ్డి'. మురళీమనోహర్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటులు బ్రహ్మానందం, యోగిబాబుతో పాటు చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సినిమాలో తాను జడ్జి పాత్రలో నటించానని బ్రహ్మానందం తెలిపారు. డార్క్ కామెడీ కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని ఆద్యంతం హాస్యప్రధానంగా అలరించే చిత్రమిదని దర్శకుడు మురళీమనోహర్ పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా నేరుగా తెలుగు ప్రేక్షకుల ముందుకురావడం ఆనందగా ఉందని, బ్రహ్మానందం గారితో కలిసి నటించడం గొప్ప అనుభూతినిచ్చిందని యోగిబాబు అన్నారు. ఈ చిత్రంలో తాను సౌదామిని అనే పాత్రలో నటించానని, బ్రహ్మానందం, యోగిబాబు వంటి కామెడీ సూపర్‌స్టార్స్‌తో కలిసి నటించడం ఆనందంగా ఉందని కథానాయిక ఫరియా అబ్దుల్లా తెలిపింది. ఈ చిత్రానికి సంగీతం: కృష్ణసౌరభ్, నిర్మాతలు: వెను సద్ది, అమర్ బురా, జయకాంత్.

# ప్రెస్ కాన్ఫరెన్స్ లో

## వెక్కివెక్కి ఏడ్చిన మహమ్మద్ సిరాజ్



: ఇంగ్లాండ్‌పై అద్భుతమైన విజయం సాధించిన తర్వాత భారత క్రికెటర్లు ఆనందంలో మునిగిపోయారు. అయితే, ఓవల్ టెస్టులో భారత్ గెలిచిన అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో భారత ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ కన్నీటి పర్యంతమయ్యాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్నప్పుడు సిరాజ్ భావోద్వేగానికి గురయ్యాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లండన్‌లోని ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి, సిరీస్‌ను 2–2తో డ్రా చేసిన తర్వాత జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో టీమిండియా పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్ భావోద్వేగానికి గురయ్యారు. పక్కనే ఉన్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతుండగా, సిరాజ్ కళ్లలో నీళ్లు తిరగడం వీడియోలో స్పష్టంగా కనిపించింది. సిరీస్‌లో ఒక పరుగుల మెషిన్‌లా మారిన సిరాజ్, అలుపెరగకుండా కష్టపడ్డాడు. ఈ సిరీస్‌లో మొత్తం ఐదు టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ అతనే. అతని కష్టానికి ప్రతిఫలం చివరి టెస్టులో లభించింది. కీలకమైన ఐదో రోజు అద్భుతమైన బౌలింగ్‌తో ఐదు వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించాడు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సిరాజ్ భావోద్వేగానికి గురయ్యాడు. అతని పక్కనే ఉన్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు .. "ఒకటి చెప్పడం కష్టం. ఎందుకంటే ప్రతిరోజూ మనం కొత్త విషయాలు నేర్చుకుంటాం. ఈ మ్యాచ్‌లో కూడా చాలామంది నాల్గో పేసర్ ఆడాలని అనుకున్నారు. కానీ అతని స్థానంలో వచ్చిన కరుణ్.. మొదటి ఇన్నింగ్స్‌లో చేసిన 50 పరుగులు మాకు చాలా కీలకం. ఆ స్కోర్ వల్లే మేం ఒక మంచి టోటల్‌కు చేరుకోగలిగాం" అని అన్నాడు. గిల్ ఈ మాటలు చెబుతున్నప్పుడు, సిరాజ్ ఎమోషనల్ అయ్యాడు. అతని కళ్లలో ఆనందంతో పాటు కష్టపడినందుకు తగిన గుర్తింపు లభించిందనే భావన స్పష్టంగా కనిపించింది. ఈ వీడియో ఇప్పుడు అభిమానుల మనసులను గెలుచుకుంది.

# ఇంగ్లాండ్‌తో సిరీస్ డ్రా...

## పాయింట్ల పట్టికలో మూడోస్థానానికి టీమిండియా..!




యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టును ఆరు పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను 2–2తో సమం చేసింది. 2025–27 ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ కొత్త సైకిల్ టీమిండియాకు ఇదే తొలిసిరీస్. రెడ్ బాల్ ఫార్మాట్‌లో భారత జట్టుకు గిల్ నాయకత్వంలో మొదటిసారి టీమిండియా ఇంగ్లండ్‌లో పర్యటించింది. ఈ సిరీస్‌ను గెలుచుకోలేకపోయినా.. చివరిదైన ఓవల్ టెస్టులో ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో విజేతగా నిలిచింది. ఈ విజయం చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టీమిండియా మూడోస్థానానికి చేరుకున్నది. ఓవల్ టెస్ట్‌కు ముందు పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉండగా.. ఇప్పుడా స్థానంలో ఇంగ్లండ్ ఉన్నది. భారత్ ఐదు మ్యాచుల్లో రెండు విజయాలు, రెండు ఓటములు, ఒక డ్రాతో 28 పాయింట్లతో పాటు 46.67శాతం పర్సంటేజ్ ఉన్నది. ఇక ఆస్ట్రేలియా జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నది. ఆస్ట్రేలియా మూడు మ్యాచుల్లో మూడు విజయాలను నమోదు చేసింది. శ్రీలంక జట్టు రెండోస్థానంలో ఉన్నది. రెండు మ్యాచులు ఆడగా.. అందులో ఒకటి గెలువగా.. మరొకటి డ్రాగా ముగిసింది. ఇంగ్లండ్‌తోఐదు మ్యాచుల్లో రెండింట్లో గెలిచి.. రెండింట్లో ఓడిపోగా.. మరో మ్యాచ్‌ను డ్రా చేసుకున్నది. ఐదు టెస్టుల సిరీస్‌ను భారత్ 2–2తో డ్రాగా ముగిసింది. శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలోని యువ జట్టు చేసిన అద్భుత ప్రదర్శన చేసింది. వాస్తవానికి ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ ఫేవరెట్‌గా పలువురు మాజీలు పేర్కొన్నారు. విమర్శకులందరి నోళ్లను టీమిండియా తన ఆటతీరుతో మూయించింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com